నార్ల గొప్ప హేతువాది : ఆచార్య మృణాళిని

జూబ్లీహిల్స్, డిసెంబరు 2, ప్రభాతవార్తః డా. బీ. ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యునివర్సిటిలో ప్రముఖ పాత్రికేయులు, సంపాదకులు నార్ల వెంకటేశ్వర రావు జయంతి సందర్భంగా నార్ల స్మారకోపాన్యాసం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు విశ్వవిద్యాలయ మాజీ విభాగాధిపతి, ఆర్య విశ్వవిద్యాల యం, సిలికాంధ్ర (అమెరికా) ఆచార్యులు, ప్రొ.సి.మృణా ళిని హాజరై నార్ల సాహిత్య రచనలు విశ్లేషణ అనే అంశంపై ఉపన్యాసం చేశారు. ప్రొ. మృణాళిని మాట్లా డుతూ నార్ల ఒక పాత్రికేయులే కాకుండా ప్రముఖ తెలుగు రచయిత అని, గొప్ప నాటక రచయిత అని అన్నింటికీ మించి అసమానతల పట్ల సమాజాన్ని జాగృత పరిచే గొప్ప ఆలోచనాపరులు అని అన్నారు. నార్ల వాస్తవిక నాటకాలు, నిశితమైన సామాజిక విమర్శ, తెలుగు సాహిత్యానికి గొప్ప వరమని అన్నారు. మానవ విలువలు, హేతు వాదం, సామాజిక అన్యాయాలను విమర్శించడంపై ఆయన రచనలు ప్రజలను ఆలోచింప జేశాయని వివరించారు. నార్ల సాహిత్య రచనల్లో సీతా జోస్యం, నరకంలో హరిశ్చంద్ర, జాబాలి, పాత కోత వంటి తెలుగు వేదికకు వాస్తవిక భావాన్ని తీసుకువచ్చిన ఏకపాత్ర నాటకాల రచనలకు ఆయన ప్రత్యేకంగా ప్రసిద్ధి చెందారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపకు లపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థి తిలో నార్ల లాంటి పాత్రికేయులు సమాజానికి చాలా అవసరం అన్నారు. విలువలతో కూడిన పాత్రికేయం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. నార్ల గొప్ప తాత్వికవేత్త అని తెలి పారు. తన రచనలతో సమాజంలో జరిగే అన్యాయాల పట్ల, సామాజిక సమస్యల పట్ల నిత్యం ప్రజలను అప్రమత్తం చేసే వారని వివరించారు. నార్ల కుటుంబ సభ్యులు జ్ఞానసంపదను ఆయన రాసిన, సేకరించిన పుస్తకాలను అంబేడ్కర్ ఓపెన్ యునివర్సిటిలో లైబ్రరీకి అందించడం గర్వకారణంగా వీసీ ఆచార్య. ఘంటాచక్రపాణి పేర్కొన్నారు.

విద్యుత్ లైన్‌మెన్‌కు ఐదేళ్ళ కఠిన జైలు శిక్ష

కరెంట్ షాక్‌తో యువకుని మృతి కేసులో న్యాయమూర్తి తీర్పు

వివరాలు వెల్లడించిన ఎస్పీ స్నేహమెహ్రా

వికారాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త : కరెంట్ షాక్‌తో యువకుని మృతికి కారకుడైనా విద్యుత్ శాఖ లైన్ మెన్‌కు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షను న్యాయమూర్తి విధించినట్లు జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా తెలిపారు. 2020 సంవత్సరంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో విద్యుత్ శాఖలో పనిచేసే లైన్‌మెన్ అబ్దుల్ జలీల్ ఎలాంటి తీసుకోకుండా నిర్లక్ష్యంతో కుషా రెడ్డి అనే యువ కుడిని కరెంట్ పోల్‌పైకి ఎక్కించాడు. దీంతో విద్యుత్ షాక్‌తో కుషారెడ్డి మృతిచెందాడు. ఇట్టి కేసులో వాదోపవాదనలు విన్న వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి డాక్టర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి నిందితునికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.25 వేలు జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితుడు జరిమానా చెల్లించడంలో విఫలమైతే అదనంగా ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష అ నుభవించవలసి ఉంటుందని న్యాయమూర్తి తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధాకర్ రెడ్డి, మొదటి దర్యాప్తు అధికారి అప్పటి వికారాబాద్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, సీఐ రాజశేఖర్, ప్రస్తుత సీఐ భీమ్‌కుమార్, ఇతర అధికారులు ఎస్.శ్రీనివాస్, ఎస్ఐ సత్యనారాయణ, ఎస్ఐ నరేందర్, ఏ.ఎస్.ఐ. లైసనింగ్ అధికారులు ఎస్.శ్రీనివాస్, ఎస్.ఐ.చంద్ర శేఖర్, ఏ.ఎస్.ఐ. లను జిల్లా ఎస్పీ అభినందించారు.

బూత్ స్థాయి నుంచి పార్టీకి పునాది

వజ్రేశ్ యాదవ్‌కు హై కమాండ్ ఆదేశం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 2, ప్రభాతవార్త : టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్‌ల చేతుల మీదుగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులుగా తోటకూర వజ్రేశ్‌యాదవ్ అధికారిక నియామక పత్రాన్ని అందుకున్నారు. మంగళవారం నగరంలో వారి చేతుల మీదుగా డిసిసి అధ్యక్ష నియామ కపత్రాన్ని వజ్రేశ్ యాదవ్ అందు కున్నారు. టిపిసిసి అధ్య క్షులు మహేశ్‌కు మార్‌గౌడ్, ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్‌లు పేర్కొంటూ రానున్న గ్రేటర్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా ఇప్పటి నుంచే బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని డిసిసి అధ్యక్షునికి సూచించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడ ప్రజల్లోకి తీసుకవెళ్లాలని, నాయకులను, కార్యకర్తలను సమాయత్తం చేయాలన్నారు. డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండ శక్తివంచన లేకుండ కృషి చేస్తానని, పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దుతానని అన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే, పార్లమెంటరీ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టిపిసిసి ఛీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్, ఏఐసిసి ఇంచార్జి మీనాక్షినటరాజన్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబులకు డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ దన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పిల్లల బద్రతకే మొదటి ప్రాధాన్యం

- అన్ని కోణాల్లో వారిని కాపాడాల్సిన బాధ్యత పాఠశాలల యాజమాన్యాలదే

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతదయాకర్ ఆదేశం

- పైలట్ ప్రాజెక్టుగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎంపిక

మాట్లాడుతున్న సీతదయాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 2, ప్రభాతవార్త : పాఠశాలల్లో పిల్లలను (బాలలను) అన్ని కోణాల్లోనూ కాపాడటం యాజమాన్యాల సామాజిక బాధ్యత అని, విద్య అనేది వ్యాపారం కాదని, సేవా దృక్పథంతో ఉండాలని, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాను రాష్ట్రంలోనే మోడల్‌గా పాఠశాలలు ఉండేలా పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నట్లు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతదయాకర్ పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్‌ద చిల్డ్రన్ ఇన్ ద స్కూల్ అనే కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర చైర్మన్ సీతదయాకర్‌తో పాటు కమిషన్ సభ్యులు చందన, సరిత విచ్చేశారు. వీరికి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఇఒ విజయకుమారి, ఇంటర్ అధికారి కిషన్ పలువురు అధికారులు స్వాగతం పలికారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో ఇటీవల చిన్నారిపై ఆయమ్మ చేయిచేసుకున్నటు వంటి ఘటన పునరావృతం కాకుండ ఉండటానికి ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లకు, ప్రిన్సిపల్స్‌కు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతదయాకర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్

మిగతా 3లో

బండోనిగూడలో భూదాన మంత్రం

అసెంబ్లీకి మించి పల్లెపోరు

నందిగామ, డిసెంబరు 2, ప్రభాతవార్త : నందిగామ మండలంలో గ్రామ సర్పంచ్ ఎన్నికలు అసెంబ్లీ నియోజకవర్గ వార్‌ను తలపిస్తున్నాయి. కొన్ని పంచాయతీలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయం స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేకు ప్రతిష్టాత్మకంగా మారింది. బండోనిగూడ పంచాయతీని పరిశీలిస్తే.. ఇక్కడి పల్లె పోరులో నువ్వా నేనా అంటూ అభ్యర్థులు తలబడుతున్నారు.

2018లో పంచాయతీ హోదా

మేజర్ గ్రామపంచాయతీ అయిన చేగూరులో విలీనం అయి ఉన్న బండోనిగూడకు 2018లో ప్రత్యేక పంచాయతీ హోదా కల్పించారు. ఈ గ్రామంలోని ఎనిమిది వార్డులలో సుమారు 661 మంది ఓటర్లు ఉన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతమైన బండోనిగూడలో ఎక్కువ మందికి వ్యవసాయమే జీవనాధారం. సమీపంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్హా శాంతి వనం ఉండటంతో ఇక్కడి భూముల ధరలకు గణనీయంగా డిమాండ్ పెరిగిది. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా పుంజుకుంటోంది. 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ నేత, నాటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు ప్రధాన అనుచరుడు జెట్టా కుమార్ బండోనిగూడఉ తొలి సర్పంచ్‌గా వ్యవహరించారు.

తొలి ఎన్నిక ఏకగ్రీవం

ఆ ఎన్నికలలో తాను పగ్గాలు చేపట్టటానికి కుమార్ ముందుగానే వ్యూహరచన చేశారు. ఎవరూ పోటీకి దిగకుండా ఏకగ్రీవంగా తనకు సర్పంచ్ బాధ్యతలు అప్పగిస్తే పంచాయతీ అభివృద్ధికి స్వచ్ఛంగా చేయూత ఇస్తానని ప్రకటించుకున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో ఉన్న తన సొంత భూమిలో 30 గుంటల స్థలాన్ని పంచాయతీకి రాసిచ్చారు. దీని విలువ అప్పట్లో రూ.5 కోట్ల నుంచి 7 కోట్లు చేయగా.. ప్రస్తుతం రూ.10 కోట్లకు చేరింది.

బిఆర్ఎస్ ప్రముఖుని కీలక పాత్ర

2019లో బిఆర్ఎస్ అధికారంలో ఉండటంతో గ్రామంలో ఆ పార్టీ బలంగా ఉండగా.. కాంగ్రెస్ నామమాత్రంగానే కనిపించిది. ఈ నేపథ్యలో బిఆర్ఎస్‌కు చెందిన జెట్టా కుమార్ ప్రతిపాదనను గ్రామ పెద్దలు అంగీకరించారు. నాటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కీలక పాత్ర పోషించి సఫలీకృతం చేశారు. ఒప్పందం ప్రకారం సర్పంచ్ పదవి చేపట్టగానే విరాళంగా ఇచ్చిన 30 గుంట్ల భూమిలో కొంత భాగం మిషన్ భగీరథకోసం కేటాయించారు. కొంత స్థలంలో వీరప్ప ఆలయాన్ని గ్రామస్తులు నిర్మించుకున్నారు. మిషన్ భగీరథకోసం అవసరమైన మిషనరీ, గది నిర్మాణం తదితర పనుల కోసం దాదాపు రూ.3 లక్షల వరకూ సర్పంచ్ జెట్టా కుమార్ తన సొంత సొమ్మును ఖర్చు చేశారు. ఐదేళ్ల హయాంలో ప్రభుత్వం నుంచి సాధారణంగా మంజూరయ్యే సిసి రోడ్లు, వీధి లైట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టారు.

ఎమ్మెల్యే శంకర్‌కు ప్రతిష్టాత్మకం

తాజాగా జరుగుతున్న ఎన్నికలలో ఆయన మరోసారి పోటీకి సై అంటుండగా.. అధికార పార్టీ మద్దతుదారుడైన పి.బుచ్చయ్య తగ్గేదేలే అంటూ పోటీకి దిగారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రధాన అనుచరుడుగా ఉన్న బుచ్చయ్య మొదటి నుంచి గ్రామంలో జెట్టా కుమార్‌కు ప్రత్యర్థిగా ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బుచ్చయ్య ముందస్తు వ్యూహంతో గ్రామంలో ఓటర్ల అభిమానాన్ని చూరగొనటానికి బాటలు వేసుకున్నారు.

గెలుపు సునాయాసమని కాంగ్రెస్ ధీమా

ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో నాలుగు సిసి రోడ్లు మంజూరు చేయించి పనులు చురుగ్గా సాగేలా కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతోపాటు మల్లెనొప్పితండాలో దాదాపు 3 లక్షలు వరకూ సొంత డబ్బులు ఖర్చుచేసి బోరు ఏర్పాటుచేయించటమే కాకుండా నీళ్లు శుద్ధి అవ్వటం కోసం ఫిల్టరు కూడా నిర్మించారు. ఈ నేపథ్యలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే శంకర్ బుచ్చయ్యకు కొండంత అండగా ఉంటున్నారు. ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంతో నడిపించగల అవకాశం తమకే ఉండటంతో తమ అనుచరుడి గెలుపు సునాయాసమని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తంచేస్తున్నాయి.

మరోసారి గెలుపే లక్ష్యంగా మాజీ సర్పంచ్

బుచ్చయ్య హవాకు అడ్డుకట్ట వేయటానికి మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే వ్యూహరచన చేస్తున్నారని సమాచారం. గత ఎన్నికలలో మాదిరిగానే త్యాగాలకు సిద్ధపడక తప్పదని భావించిన జట్టి కుమార్ ఎలాగైనా మరోసారి గెలుపుబావుటా ఎగురవేయటం కోసం గ్రామస్తులకు అనేక హామీలు గుపిస్తున్నారు. కీలక ఓటు బ్యాంకుగా ఉన్న గొల్లకురమల కుటుంబాలకు శాశ్వత పక్కా ఇళ్లు నిర్మిస్తానని వాగ్దానం చేశారు. గ్రామ శివారులో ఉన్న తన సొంత భూమిలో ఒకొక్కరికి 60 గజాలు చొప్పున ఇంటి స్థలం కేటాయిస్తానని ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇవి ఉత్తమాటలు కావని.. గెలిస్తే కచ్చితంగా స్థలం ఇస్తానని బాండు పేపర్ మీద రాసి ఇస్తున్నారని సమాచారం. గ్రామంలో గంజం రూ.20 వేలు వరకూ ధర పలుకుతోంది. దీని ప్రకారం ఒక్కొరికి 60 గజాలు చొప్పున రూ.12 లక్షలు వరకూ ఖర్చు చేయాల్సి ఉంటుంది. 80 కుటుంబాలకు కలిపి 9.60 కోట్లు వరకూ ఖర్చు అవుతుంది. ఈ విషయమైపై సర్పంచ్ అభ్యర్థి జట్ట కుమార్‌ను వివరణ కోరగా తనకేమీ తెలియదని, ఎవరో పుకార్లు సృష్టించారని కొట్టిపారేశారు. మరోవైపు బుచ్చయ్య కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున తనను గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు చేయిస్తానంటూ వరాల వర్షం కురిపిస్తున్నారు. బలహీన వర్గాలు వారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని చెబుతున్నారు.. గ్రామంలో రోడ్లు, బస్సు సౌకర్యం కల్పిస్తామంటూ చెబుతున్నారు.

హాట్ టాపిక్‌గా పంచాయతీ రాజకీయం

- -80 గొల్లకురమల కుటుంబాలకు మాజీ సర్పంచ్ వరాల జల్లు ?
- -ఒకొక్కరికీ 20 గజాలు చొప్పున గిఫ్ట్
- - ఇళ్లు కూడా కట్టించి ఇస్తామని బాండ్ పేపర్
- -దాదాపు రూ.10 కోట్ల వరకూ ఖర్చుకు రంగం సిద్ధం
- -ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య
- -పోటీలో సై అంటే సై అంటున్న ఇరువురి అనుచరులు
- -కన్హా శాంతి వనం ఎఫెక్ట్‌తో స్థానిక భూములకు గిరాకీ
- -దూసుకుపోతున్న రియల్ ఎస్టేట్ బిజినెస్
- -గత ఎన్నికలలో ఏకగ్రీవం
- -దాదాపు రూ.10 కోట్ల భూమి నజరానాగా ఇచ్చి పగ్గాలు పట్టిన జెట్టా కుమార్
- -ప్రస్తుతం బుచ్చయ్య నామినేషన్‌తో అనివార్యమైన ఎన్నిక
- -ఈసారి కూడా మళ్లీ పట్టు కోసం బిఆర్ఎస్
- -హస్తగతం చేసుకోవటానికి కాంగ్రెస్ నేతల వ్యూహం

బుచ్చయ్య

బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న కుమార్

పంచాయతీ ఎన్నికలు

5లోపు అన్ని పనులు పూర్తవ్వాలి

రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ ఆదేశం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబరు 2 ప్రభాతవార్త : ఈ నెల 5వ తేదీలోపు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ, పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారరు. ఈ సందర్భంగా మంత్రి సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ నెల 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేయాలని, ఎక్కడ పనులను పెండింగులో పెట్టకుండా వేగవంతగా పూర్తి చేయాలని తెలిపారు. 6వ తేదీన డ్రై రన్ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని, ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై సమీక్షి ంచారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, మన అతిథులు, వారికి ఎలాంటి ఇబ్బంది రా కుండా చూసుకోవాలని పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటి కమిషనర్ శశాంక, రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు, ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి, అధికారులు ప్రేమ్ రాజ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండి కె.అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, ఆర్ అండ్ బి, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తదితరులు

మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలి

హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త: ఏపీ మహేష్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. ఏపీ మహేష్ కో ఆ పరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ల ఎన్నికలు డిసెంబర్ 7న నిర్వహించనున్న సందర్భంగా పోటీ అభ్యర్థులతో ఎన్నికల విధివిధానాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు సి. పి తాస్కీర్ ఇక్బాల్, డిసిపి శిల్పవల్లి, డి ఆర్ వో ఈ వెంకటా చారి లతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మొత్తం 37,000 మందికి పైగా ఓటర్లు బ్యాలెట్ విధానంలో తమ ఓటును విని యోగించుకోనున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర ముంబై, రాజ స్థాన్లోని జైపూ ర్, బిల్వాడ, ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు అలాగే తెలంగాణ హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, కరీం నగర్, వరంగల్ జిల్లా లలో ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. అలాగే హైదరా బాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, కమలా నెహ్రూ పాలిటెక్నిక్, సరోజి నీ దేవి వనిత మహా విద్యాలయం నాంపల్లి లో 68 పోలింగ్ కేంద్రాలు అలాగే మరో 10 పోలింగ్ కేంద్రాలు మహారాష్ట్ర, రాజ స్థాన్, ఆంధ్ర ప్రదేశ్‌తో పాటు తెలంగాణలో లోతెలంగాణ మూడు జిల్లాలలో జరగనున్నాయని తెలిపారు. పోటీ అభ్యర్థులు ఎన్నికల విధివిధానాలు తప్పక పాటించాలని అలాగే ఎన్నికలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు సహక రించాలని ఆమె తెలిపారు. పోలింగ్ ఈ నెల 7 తేదీన ఉద యం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చేపట్టనున్నట్లు అలాగే ఓట్ల లెక్కింపు డిసెంబర్ 8 న జరుగుతుందని అదిశగా అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపా రు. ఓటర్లను ప్రభావితం చేయడం, ప్రలోభాలు ఇవ్వడం, నకిలీ ఓటు వేయడం, అనుమతి లేని వస్తువులు తీసుకురా వడం, రెండుసార్లు ఓటు వేయడానికి ప్రయత్నించడం, అక్రమ చర్యలు జరిపితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఐక్యత చాటుదాం...ఏకగ్రీవం చేద్దాం

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో పద్మారెడ్డి

మాడ్గుల, డిసెంబరు 2, ప్రభాతవార్త: రాజకీయ చైతన్యానికి మారుపేరు.. దివంగత నేత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పురటిగడ్డ మాడ్గుల మండల కేంద్రాన్ని ఈసారి సర్పంచ్ ఎన్నికలలో ఏకగ్రీవం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భార్య గీతారెడ్డి సొంతూరు కావడంతో ఈసారి ఎలాగైనా ఏకగ్రీవం చేసి ఐక్యత చాటుదామని ముఖ్యమంత్రి మామ సూదిని పద్మారెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత గ్రామం కొండరెడ్డిపల్లి ఏకగ్రీవం కావడంతో తమ గ్రామం ఏకగ్రీవం చేసుకోవాలని అభివృద్ధి కోసం తాము ఐక్యంగా ఉన్నామన్న సందేశాని ఇవ్వలని ప్రయత్నం చేస్తున్నారు. మాడ్గుల మండల కేంద్రంలో సర్పంచ్‌తో పాటు 14 వార్డులు ఉన్నాయి. వాటిని మొత్తం ఏకగ్రీవం చేయాలని అన్ని రాజకీయ పార్టీ ముఖ్యనాయకులతో మాట్లాడుతూన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో 4,093 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 2,056 మహిళ ఓటర్లు, 2,037 పురుష ఓటర్లు ఉన్నారు. తంలో దివంగత కేంద్ర మాజీమంత్రి సూదిని జైపాల్‌రెడ్డి అనుచరులు మాత్రమే సర్పంచ్‌లు గా గెలుపొందారు. అయితే గత రెండు పర్యాలు మాత్రం అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ మద్దతుదారులకు పట్టం కట్టారు. అయితే ఈసారి తమ గ్రామం అల్లుడు తెలంగాణ ముఖ్యమంత్రి ఉండడంతో అన్ని రాజకీయ పక్షాలన్నింటిని ఒప్పించే పనిలో పడ్డారు. అయితే అధికార పార్టీ మద్దతు కోసం ఆరుగురు అభ్యర్థులు పోటిపడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరు పోటీపడుతున్నట్లు సమచారం. వీరంద్దరిని ఒక్కతాట్టిపైకి తేచి ఏకగ్రీవం చేస్తే మాడ్గుల చరిత్రలో ఒక ప్రతేకతగా నిలిచిపోతుంది. గ్రామనికి చెందిన ఓ ప్రముఖ నాయకులు అందరు కలిసి గ్రామాన్ని ఏకగ్రీవం చేసుకొని రండి కోటి రూపాయలు గ్రామ అభివృద్ధి సొంత నిధులు ఇస్తానని చేప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మండంలోని కాట్రాం తాండ ఏకగ్రీవం చేయాలని అభ్యర్థులను నియమించాలని మాట్లాడుకున్నారు. అదేవిధంగా సుద్దపల్లి, నర్సంపల్లి, పల్లెతాండ, కుభ్యతాండ పలు గ్రామాలు ఏకగ్రీవం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. నేటి నుండి మూడవ విడుత నామినేషన్ స్వీకరణ ఉండడంతో ఎలా ఉంటుందో వేసి చూడాలి.

ఘట్‌కేసర్‌లో వైభవంగా శ్రీరాధాకృష్ణుల కళ్యాణం.. రథోత్సవం

3లో

4న కాకతీయం అభినయ ఉపన్యాసం

రవీంద్రభారతి, డిసెంబరు 2 ప్రభాతవార్త : ప్రఖ్యాత కూచిపూడి నర్తకీమణి, నాట్య గురు, పద్మశ్రీ అవార్డునగ్రహీత డా. జి.పద్మజారెడ్డి పరిశోధించి రూపొందించిన కాకతీయం తెలంగాణ నాట్యం గ్రంథావిష్కరణ, అభినయ ఉపన్యాస కార్యక్రమం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ నెల 4న రాత్రి 6.30గంటల నుండి నిర్వహిస్తున్నట్లు జి.పద్మజారెడ్డి మంగళవ

కాచిగూడ డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు
-ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

మంచినీటి పైప్ లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్ డిసెంబర్ 2 ప్రభాతవార్త : అంబర్ పేట్ శాసనసభ నియోజకవర్గం కాచిగూడ డివిజన్ సమగ్రాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం కాచిగూడ డివిజన్ వాల్మీకి నగర్‌లో రూ.4 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించ తలపెట్టిన మంచినీటి పైప్ లైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ కన్నా ఉమా రమేష్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం కృష్ణ, ఏఈ సూర్య , డివిజన్ అధ్యక్షులు భీష్మ దేవి , టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓం ప్రకాష్ యాదవ్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

పేదల పెన్నిది ముఖ్యమంత్రి సహాయనిధి

లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చెక్కులను పంపిణీ చేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, డిసెంబర్ 2, ప్రభాతవార్త

పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని, నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ నగర్ వాసులు టి. ప్రవళిక గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డిని సంప్రదించారు. ఆయన సానుకూలంగా స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రవళికకు రూ.2,50,000, అలాగే నిజాంపేటకు చెందిన పి.కీర్తికి రూ.20,000 మంజూరి చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెక్కుల రూపంలో ఇద్దరు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాంగ్రెస్ సిద్దనోల సంజీవరెడ్డి, లక్ష్మణ్, అజాం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బిసి జెఎసి కన్వీనర్‌గా భూంపల్లి అశోక్

రాష్ట్ర బిసి జేఏసీ కన్వీనర్ గా నియమితులైన భూంపల్లి అశోక్ దాదాని నియామకపత్రాన్ని అందిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య

చిక్కడపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర బిసి జేఏసీ కన్వీనర్ గా గజ్జిన్కర్ భూంపల్లి అశోక్ దాదా ను బిసి జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య నియమించారు. ఈ మేరకు మంగళవారం విద్యానగర్ లోని బీసీ భవన్ లో అశోక్ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆరె కటిక అభివృద్ధి సంఘం లీగల్ అడ్వైజర్ కే సాయి దాదా. జాయింట్ సెక్రెటరీ జె శ్రీనివాస్ దాదా. చింటూ మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భూంపల్లి అశోక్ దాదా ను అభినందించారు.

లలితసంగీత సాహిత్యాంశంపై అధ్యయన శిబిరం

నాంపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త : 20వ శతాబ్దంలో పుట్టి ఆకాశవాణి వంటి వేదికల ద్వారా వికాసం పొంది నేటికీ తెలుగువారిని ఆలరిస్తున్న లలిత సంగీతంలో సాహిత్యాంశాన్ని విశ్లేషించి చూసే అధ్యయన శిబిరాన్ని తెలంగాణ సారస్వత పరిషత్తు డిసెంబరు 25న బొగ్గులకుంట, తిలక్‌రోడ్ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో నిర్వహించ తలపెట్టింది. ప్రధానంగా ఆధునిక కాలంలో భావ, అభ్యుదయ కవిత్వ యుగాల్లో పేరెన్నికగన్న కవుల కలాలనుండి జాలువారి సంగీత దర్శకులచేత అద్భుత స్వరాలను కూర్చుకొని శ్రోతలను అలరిస్తూ ఉన్న లలితసంగీతంలో సాహిత్యాంశాన్ని పలువురు విద్యాంసులు సోదాహరణంగా విశ్లేషిస్తారని సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్యం తెలిసి భావాన్ని గ్రహించి పాడడంలో యువతకు అవగాహన కల్పిస్తారు. ప్రముఖ గాయకుడు, సంగీత గురువు కె.రామాచారి సమన్వయకర్తగా వ్యవహరిస్తారని, ఈ నెల 20వ తేదీలోగా 30ఏళ్లలోపు వారు తమ వివరాలతో 9603727234 వాట్సాప్ నంబరులో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

నేడు జర్నలిస్టుల డిమాండ్ల సాధనకు 'మహా ధర్నా'

సమావేశంలో మాట్లాడుతున్న విరాహాత్‌ఆలీ

సైఫాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త: గత పుష్కరకాలంగా నిర్లక్ష్యానికి, నిరాధరణకు గురవుతున్న పాత్రికేయుల డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 3వ తేదీన 'మహా ధర్నా' కార్యక్రమాన్ని మాసాబ్‌ట్యాంక్‌లోగల రాష్ట్ర సమాచార భవన్ ఎదుట నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహాత్‌ఆలీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు మహా ధర్నా కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో నిర్లక్ష్యానికి గురైన పాత్రికేయులు సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కూడా ఆదే పరిస్థితి కొనసాగుతున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నాకు అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు హాజరవుతున్నారని చెప్పారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రారంభించాలని, ఆరోగ్య బీమా పథకాన్ని తక్షణమే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు వై.నరేందర్‌రెడ్డి, కె.రాంనారాయణ, వి.యాదగిరి, శిగ శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అణు ఇంధన సంస్థలో ప్రైవేటుకు భాగస్వామ్యం కల్పించరాదు : సిపిఐ నేత విఎస్ బోస్

సైఫాబాద్, డిసెంబరు 2 ప్రభాతవార్త: భారత దేశ ప్రతిష్టకు ప్రతీకగా నిలబడిన అణు ఇంధన సంస్థలో ప్రైవేటు వారికి భాగస్వామ్యం కల్పిస్తామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటన ఆనాలోచితమైన నిర్ణయమని, తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు. దేశ ప్రతిష్టకు శాస్త్ర, సాంకేతిక రంగానికి ప్రతిబింభంగా అణు ఇంధన శాఖను నాటి ప్రధాని నెహ్రూ ప్రభుత్వం అనేక విదేశీ రాజకీయ వత్తిడీలను ఎదిరించి అణు ఇంధన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. తర్వాత కాలంలో ఆ కమిషన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డిఎఇ) పేరుతో బొంబాయి మహానగంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హోమి జేబాబా, శాంతి స్వరూప్, భట్నాగర్, డిఎన్ వాడియా లాంటి అనేక మంది సైంటిస్టులతో కలిసి అహోరాత్రులు కష్టపడి డిఎఇ సంస్థను ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు గల సంస్థగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన వివరించారు. అణు ఇంధన్ సంస్థను స్థాపించడం గిట్టని అనేక పెట్టుబడి దారి దేశాలు ఆ సంస్థ మూల పురుషుడైన ఓమిజే బాబాను విమాన ప్రమాదంలో చంపారన్నది నేటికి పరిష్కారం కాని సంఘటన్నారు. తరువాత విక్రమ్ సారాబాయ్, సివి రామన్, డా.ఎఎస్‌రావు లాంటి అణు శాస్త్రవేత్తలు మరింతగా అభివృద్ధి చేసి అనేక రాష్ట్రాల్లో అణు ఇంధనంతో నడిచే విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి దేశానికి కావాల్సిన విద్యుత్ అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు అందించారని తెలిపారు. భారతీయ శాస్త్రవేత్తల కృషి, త్యాగాలతో ఏర్పడి అభివృద్ధి పథంలో నడుస్తున్న అణు ఇంధన సంస్థల్లో స్వార్థపరులు, అవినీతిపరులు, దేశంకన్నా లాభాలే ఎక్కువగా భావించే ప్రైవేటు వారికి ఈ సంస్థలో భాగస్వామ్యం కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చడం ద్రోహపూరిత చర్యని బోస్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాన్ని ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు.

మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌ను త్వరగా పూర్తి చేయండి : కార్పొరేటర్ దొడ్ల

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 2, ప్రభాతవార్త : ఆల్విన్ కాలనీ డివిజన్లో జరుగుతున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందివ్వాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సూచించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పిజెఆర్ నగర్‌లో రెండు కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న మొదటి అంతస్తు స్లాబు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణాన్ని నాణ్యత ప్రమానాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుందని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్‌ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేసారు. ఫంక్షన్ హాల్‌లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్‌లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యాదగిరి, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

సైబరాబాద్ ప్రతినిధి, డిసెంబరు 2 ప్రభాతవార్త

రెసిడెన్షియల్ కాలనీలో ఓ వైన్‌షాపు కోసం నిర్మిస్తున్న అక్రమ షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవాలని, అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని కోరుతూ శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్‌కు రాజరాజేశ్వరీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పిర్యాదు చేశారు. జోనల్ కమీషనర్‌కు పిర్యాదు చేసిన సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్ రాజరాజేశ్వరీనగర్ కాలనీలో నివాస గృహాల మధ్య ఓ అక్రమ షెడ్డు నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు. సదరు షెడ్డులో ఓ వైన్‌షాపు ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు అక్రమ షెడ్డు నిర్మాణం చేపడుతున్నారని తెలిసిందని వాపోయారు. సదరు షెడ్డుకు ఎటువంటి అనుమతులు లేవని తెలిసిందని, సర్కిల్ పరిధిలోని కొంతమంది అధికారుల అండదండలతో అక్రమంగా షెడ్డు నిర్మాణాన్ని నిర్వాహకులు కొనసాగిస్తున్నారని వాపోయారు. రాజరాజేశ్వరీ నగర్ కాలనీలోని రెసిడెన్షియల్ జోన్‌లో నిర్మిస్తున్న ఈ అక్రమ నిర్మాణంలో వైన్‌షాపు ఏర్పాటు చేస్తే కాలనీ ప్రజల భద్రతకు తీవ్ర ఇబ్బందులు తప్పవని, దీన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని కోరారు. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులు స్థానికంగా కాలనీలో పర్యటించడంతో పాటు అక్రమ నిర్మాణం మీద విచారణ చేపట్టాలని సూచించారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవడంతో పాటు ఇప్పటి వరకు చేపట్టిన నిర్మాణాన్ని పూర్తిగా కూల్చివేయాలని కోరారు. జోనల్ కమీషనర్‌ను కలిసిన వారిలో రాజరాజేశ్వరీ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు ఉన్నారు.

నిర్మాణంలో ఉన్న అక్రమ షెడ్డు

హత్య కేసులో నలుగురికి యావజ్జీవ కారాగార శిక్ష

జీడిమెట్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త

సైబరాబాద్ కమీషనరేట్, సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో జరిగిన ఆంజనేయులు హత్య కేసులో నిందితులు జార్పటి మైసయ్య, గంగరాజు గంగులు, యాదమ్మ, మార్కండేయ మనోజ్ కుమార్, చింటూ, శివలకి కోర్టు జీవిత ఖైదు శిక్షను విధించిందని సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి ఎ. ముత్యంరెడ్డి తెలిపారు. రాత్రి 3 గంటలకు ఫిర్యాదురాలు, ఆమె కుటుంబ సభ్యులు మైసయ్య ఇంటికి చేరుకొనగా ఆంజనేయులు గాయాలతో రక్తపు మడుగులో మృతిచెంది కనిపించాడు. మూడు నెలల క్రితం మైసయ్య భార్య యాదమ్మ మృతిపై అనుమానంతో పథకం ప్రకారం నిందితులు హత్యకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాత్రి 3 గంటలకు ఆమె కుటుంబ సభ్యులు మైసయ్య ఇంటికి చేరుకొనగా ఆంజనేయులు గాయాలతో రక్తపు మడుగులో మృతిచెంది కనిపించాడు. మూడు నెలల క్రితం మైసయ్య భార్య యాదమ్మ మృతిపై అనుమానంతో పథకం ప్రకారం నిందితులు హత్యకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా సూరారం హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి ఇన్‌స్పెక్టర్ పి.రమణ రెడ్డికి దర్యాప్తు అప్పగించారు. కీలక ఆధారాలు సేకరించిన ఇన్విస్టిగేషన్ ఆఫీసర్, 13.08.2021న నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. సిసిఎల్ జార్పటి ప్రవీణ్‌ను జువెనైల్ జస్టిస్ బోర్డుకు హాజరు చేశారు. దర్యాప్తు పూర్తిచేసిన అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేశారు. సాక్ష్యాలు, వాంగ్మూలాలు పరిశీలించిన తర్వాత మేడ్చల్‌లోని గౌరవనీయ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి జి.భానుమతి నలుగురు నిందితులకు శిక్షలు ఖరారు చేశారు.

హత్యకు సంబంధించి నిందితులకు జీవితఖైదు, రూ.1000 జరిమానా విధించారు. 364 సెక్షన్ కింద 10ఏళ్లు కఠిన కారాగా శిక్ష రూ.500 జరిమానా విధించారు. అలాగే 34 సెక్షన్ కింద 6 నెలలు ఆర్ఐ, రూ.500 జరిమానా విధించారు.

శ్రీమద్ భగవద్గీత మానవ జీవితానికి దివ్యమైన మార్గదర్శనం

ధార్మిక సమ్మేళనంలో పాల్గొన్న బి.వి.విష్ణు మహారాజ్, భక్తులు

చార్మినార్, డిసెంబరు 2 ప్రభాతవార్త : శ్రీ మద్ భగవద్గీత మానవ జీవితానికి దివ్యమైన మార్గ దర్శనమని అఖిల భారతీయ శ్రీ చైతన్య గౌడియా మఠం ప్రధానాచార్యులు బి.వి.విష్ణు మహారాజ్ అన్నారు. హైదరాబాద్ పాతబస్తీ దివాన్‌దేవిడిలోని శ్రీ చైతన్య గౌడియా మఠంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ధార్మిక సభలలో ఆయనపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి క్రోధం, అహంకారాన్ని విడిచి పెట్టాలని తెలిపారు. ప్రొఫెసర్ ఏ.రాములతో పాటు అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారంతో విశేష్ ధార్మిక సమ్మేళనం పూర్తి అవుతుందని నిర్వాహకులు తెలిపారు.

జూబ్లీహిల్స్‌లో వైద్యుడి ఇంట్లో చోరీ

జూబ్లీహిల్స్, డిసెంబరు 2, ప్రభాతవార్తః

జూబ్లీహిల్స్‌లో ఒక వైద్యుడి ఇంట్లో చోరి జరిగింది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్‌లో నివసించే విశ్రాంత ఉద్యోగి డాక్టర్ మోర్ల సురేష్ రాయ్(68) గత నెల 25న నార్కట్‌పెల్లికి, అనంతరం తిరుపతికి వెళ్లి వచ్చారు. సో మవారం నగరానికి తిరిగివచ్చిన ఆయన ఇంటికి వెళ్లి చూడగా ఇంట్లోని అల్మారాలో పెట్టిన దాదాపు 50 తులాల వెండితో పాటు పురాతనమైన నాణాలు, జర్మన్ సిల్వర్‌కు చెందిన ఆభరణాలు కనిపించలేదు. దీంతో వైద్యుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ సాహిత్య అకాడమీ
బాలలదినోత్సవ పోటీల విజేతల ప్రకటన

రవీంద్రభారతి, డిసెంబరు 2 ప్రభాతవార్త :

బాలల్లో సృజన్మాతకతను వెలికితీసేందుకు తెలంగాణ సాహిత్య అకాడమీ గత నెలలో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కవితలు, కథలు, పద్యాలు, నాటికల పోటీలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల బాలబాలికలు మనల్ని నిత్యం పీడిస్తున్న కాలుష్యం, కల్తీ, పతనమౌతున్న మానవసంబం ధాలు, విద్య ఆవశ్యకతను చెబుతూ విద్యార్థులు రాసిన రచనలు మన తెలంగాణ ప్రభుత్వ ఆలోచనలకు అద్దంపడు తూ రైజింగ్ తెలంగాణకు దర్పణం పడుతున్నాయని కొని యాడుతూ, బాలసాహిత్యంలో నిపుణులైన న్యాయనిర్ణేతల ఎంపికమేరకు ఆయా ప్రక్రియల్లో విజేతల వివరాలు ప్రకటించారు.

కవితా విభాగంలో ప్రథమ బహుమతి : భాషబోయిన ఈక్షిత, ద్వితీయ : టి.ధనుష్, తృతీయ : గూడూరు అరవ్‌రెడ్డి-3ప్రోత్సాహ బహుమతులు; నాటికల విభాగంలన ప్రథమ : ఎం.యశశ్రీ, ద్వితీయ : జె.వైష్ణవి, తృతీయ : బండారు అక్షయ-3 ప్రోత్సాహ బహుమతులు; పద్య కవితల విభాగంలో పసునూరి దివ్యజ్యోతి, ద్వితీయ : ఎ. శ్రీనివాస్, తృతీయ : జి.సహస్ర భారతి, 3 ప్రోత్సహ బహుమతులు; కథా విభాగంలో ప్రథమ : సుంకరబోయిన సంజన, ద్వితీయ : చనగాని సాత్విక, తృతీయ : (ఇద్దరు) కె.సాధన, టి.రిత్విక్‌తేజ, 8 ప్రోత్సాహ బహుమతులకు ఎంపికైన వారిలో ఉన్నారని డా. నామోజు బాలాచారి వెల్లడించారు.

బిపిసిఎల్ అవార్డు అందుకున్న శశాంక్ తివారీ

యాకుత్‌పుర, డిసెంబరు 2 ప్రభాతవార్త :

హైదరాబాద్ పాతబస్తీ సుల్తాన్‌షాహి ప్రాంతానికి చెందిన శశాంక్ తివారికి బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో బిపిసి ఎల్ అవార్డు లభించింది. ఆల్ ఇండియా బిపిసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ శుభంకర్ సేన్ చేతుల మీదుగా శశాంక్ తివారి అవార్డును అందుకున్నారు. పాతబస్తీలోని బల్దియా పెట్రోల్ పంపు పార్టనర్ నిర్వాహకులుగా బిపిసిఎల్ అవార్డు శశాంక్ తివారికి లభించింది.

దుర్గాభవానీనగర్ బస్తీలో సర్వే.

జూబ్లీహిల్స్, డిసెంబరు 2, ప్రభాతవార్తః

జూబ్లీహిల్స్ డివిజన్ రోడ్ నంబరు 5/7లోని దుర్గాభవానీ నగర్‌లో మంగళవారం రెవెన్యూ అధికారులు సెస్ సర్వే నిర్వహించారు. దుర్గాభవానీ నగర్‌లో నివసిస్తున్న వారికి ఇండిం మ్మ ఇళ్లు కేటాయించాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇప్పటికే హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు లేఖలు రాశారు. ఈ క్రమంలోనే బస్తీలో సర్వే నిర్వహించాలని షేక్‌పేట తహసిల్దార్ కార్యాలయానికి కలెక్టర్ ఆదేశాలిచ్చారు. ఈ మేరకు తహిసిల్దార్ అనితారెడ్డి సూచనల మేరకు ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, వీఆర్వో మురళీ, అనిరుద్‌ల ఇక్కడ సర్వే నిర్వహించారు. దాదాపు 150కిపైగా కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నట్లు గుర్తించారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు మామిడి నర్సింగ్‌రావు, బస్తీ అధ్యక్షుడు గౌడ నాయక్, ప్రధాన కార్యదర్శి జాని నాయక్ తదితరులు ఇక్కడ పాల్గొన్నారు.

బస్తీలో సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు, చిత్రంలో మామిడి నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

లక్ష మందికి మొబైల్ స్క్రీనింగ్ మా లక్ష్యం
- గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్

జూబ్లీహిల్స్, డిసెంబరు 2, ప్రభాతవార్తః

మొబైల్ స్క్రీనింగ్ ద్వారా లక్ష మంది జీవితాలను స్పృశించడం తమ లక్ష్యమని గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. చిన్నబాబు సుంకపల్లి తెలిపారు. ఈ నెల 4న దసపల్లా హోటల్‌లో 12వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా మేఘాలయ, త్రిపుర ప్రభుత్వాలతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహన ఒప్పంద ప్రతాలు మార్చుకోనున్నట్లు వివరించారు. ఒప్పందం అనంతరం ఫిబ్రవరి 2026 నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను ప్రారంభిస్తామన్నారు. క్యూర్, కేర్, కంపాషన్ అనే సిద్ధాంతంతో క్యాన్సర్ బాధను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని, గత 12 సంవత్సరాల్లో 130 దేశాల్లో 1.4 కోట్ల మందికి గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సేవలు అందిచామన్నారు. వార్షికోత్సవా నికి హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్, విశ్రాంత ఐఏఎస్ డా. శైలేంద్ర కుమార్ జోషి, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ పాల్గొంటున్నారు. ఇండియాలో క్యాన్సర్ కేసులు ఆందోళనకరంగా మారుతున్నాయని, 2023లో 16 లక్షలకు పైగా కేసులు నమోదుకాగా 2025 నాటికి మరో 12.8శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ఉచిత మొబైల్ స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు, హృదయ సంబంధిత సమస్యలు వంటి చికిత్స అవసరమైన నాన్ కమ్యూనికబుల్ డిసీస్ కోసం లక్ష మందిని చేరుకోవడం తమ లక్ష్యమని అన్నారు.

అవార్డును చూపుతున్న డాక్టర్ కావలి ఎల్లయ్య

డాక్టర్ కావడి ఎల్లయ్యకు గ్లోబల్ హెల్త్‌కేర్ అవార్డ్

జూబ్లీహిల్స్, డిసెంబరు 2, ప్రభాతవార్తః

మలేషియాలో జరిగిన అంతర్జాతీయ అవార్డుల సదస్సు-2025లో నగరానికి చెందిన ప్రముక వైద్య నిపుణుడు, సాహిత్యవేత్త డాక్టర్ కావడి ఎల్లయ్యకు గ్లోబల్ హెల్త్‌కేర్ అవారును అందుకున్నారు. అత్యుత్తమ వైద్యసేవలు, సామాజిక సహకారానికి ఆయనకు ఈ అవార్డును అందించా రు. 85 ఏళ్ల వయసున్న ఎల్లయ్య పేదలకు ఉచిత వైద్య సేవ లు అందిస్తున్నారు. 1941లో మహబూబ్‌నగర్‌లో జన్మించిన ఆయన 1967లో గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రభుత్వ ఆరోగ్య సంక్షరణలో మూడు దశాబ్దాలకు పైగా సేవలందించి 1998లో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం సైదాబాద్ ప్రాంతంలో నివసిస్తున్న ఆయన మాధన్నపేట ప్రాంతంలో క్లీనిక్ ద్వారా వైద్యసేవలు అందిస్తున్నారు. కాగా ఆయన అందుకున్న అవార్డులను మంగళవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రదర్శించారు.

డిసిపి కిరణ్ ఖరే ప్రభాకర్‌ను కలిసిన వస్త్రాల వ్యాపార అసోసియేషన్ ప్రతినిధులు

దక్షిణ మండలం డిసిపిని కలిసిన వస్త్రవ్యాపార సంఘాల ప్రతినిధులు

చార్మినార్, డిసెంబరు 2 ప్రభాతవార్త : దక్షిణ మండలం డిసిఎగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌ఖరే ప్రభాకర్‌ను ది హైదరాబాద్ కటోపీస్ క్లాథ్ మర్చంట్స్ అసోసియేషన్, హైదరాబాద్ హోల్ సేల్ ఆర్ట్ సిల్క్‌క్లాథ్ మర్చంట్స్ అసోసియేషన్‌లకు చెందిన ప్రతినిధులు, పలువురు వ్యాపారులు మర్యాద పూర్వకంగా కలిశారు. వస్త్రాల వ్యాపారులు డిసిపి కిరణ్ ఖరే ప్రభాకర్‌ను శాలువ కప్పి సన్మానించారు. వ్యాపారులు తమ సమస్యలనుడిసిపి కిరణ్ ఖరే ప్రభాకర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా డిసిపి కిరణ్ ఖరే ప్రభాకర్ మాట్లాడుతూ వ్యాపార మార్కెట్లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ర

వైభవంగా మంగళి శ్రీనివాస్

18వ మహాపడిపూజ

వేల సంఖ్యలో హాజరైన అయ్యప్ప స్వాములు భక్తులు

భక్తి పాటలతో నార్సింగ్ నర్సింగ్‌రావు భజన మండలి

మొయినాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త: భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా పెద్దమంగళారం గ్రామానికి చెందిన మంగళి శ్రీనివాస్ పెద్దమంగళారం గ్రామ రెవెన్యూలో పద్మావతి పంక్షన్ హాల్‌లో ఘణంగా 18వ మహాపడిపూజ కిట్టు గురుస్వామి చేతులమీదుగా నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి వివిధ ప్రాంతాలనుండి వేల సంఖ్యలో అయప్ప మాలదారులు అత్యధికంగా హాజరయ్యారు, చుట్టు ప్రక్కన గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు, పూజా కార్యాక్రమంలో భక్తి శ్రద్ధలతో భక్తులు పాల్గొన్నారు, భజనమండలి నార్సింగ్ నర్సింగ్ రావు అయ్యప్ప స్వామి భక్తి పాటలతో అందరిని భక్తి సంద్రంలోకి తీసుకెల్లారు, భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వాములు అయ్యప్ప పాటలతో స్వామి విగ్రహాన్ని తలపై పెట్టి పూజాప్రాంగణంలో ఉయ్యాల ఉపూతు నృత్యాలు చేశారు, 18 మెట్లను జోతి వెలిగించి అయ్యప్ప స్వామికి హరతి అందరిని ఆకర్షితులను చేసింది, వచ్చినటువంటి ఆయ్యప్పమాలదారులకు బీక్షను మంగలి శ్రీనివాస్ స్వామి ఏర్పాటుచేశారు, బీక్ష సేవించిన అయ్యప్ప భక్తులు అన్నదాత సుఖీభవ అంటు దీవనలు ఇచ్చారు, అనంతరం స్వాముల పాదాలు స్వీకరించి ఆశీర్వాదం తీసుకున్నారు, ఈ కార్యాక్రమంలో గ్రామస్తులు భక్తులు, పలు గ్రామాలనుండి అయ్యప్పమాలదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎస్ఐ సున్నం రాఘవేందర్

ధారూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ధారూర్ ఎస్సై సున్నం రాఘవేందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రత విషయంలో ఎలాంటి రాజీలేదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో ఇరువర్గాల మధ్య ద్వేషాన్ని పెంచేలా పోస్టులు చేయరాదని, ఓటు వేసుకుంటూ వీడియోలు తీయరాదని చెప్పారు. వాట్సాప్ లలో ఏమైనా అసభ్యకరమైన పోస్టులు వస్తే గ్రూప్ అడ్మిన్ లపై చట్టరీత్యాచార్యులు తీసుకుంటామన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఎస్సై సున్నం రాఘవేందర్

పిల్లల భద్రతకే మొదటి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలలో చిన్నారిపై ఆయమ్మ చేయిచేసుకున్న సంఘటన బాధాకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ ఉండటానికి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రైవేట్ పాఠశాలల నిర్వాహణ రాష్ట్రంలో ఆదర్శంగా ఉండేలా చేస్తామని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులకు అవగాహన, కౌన్సిలింగ్, సేఫ్టీ మేజర్స్, పిల్లలకి కౌన్సిలింగ్స్, సిసి కెమెరాల ఏర్పాటు, వెహికిల్స్ మెజర్స్, ఫోక్సో చట్టంపై అవగాహన వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటానికి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా జిల్లాను ఎంపిక చేసుకుని బాలల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారా లేదా అని పర్యవేక్షిస్తామని చైర్మన్ సీతదయాకర్ స్పష్టం చేశారు. పిల్లల బద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాలలో వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. మన ఇంట్లో పిల్లల పట్ల ఎంత బాధ్యత తీసుకుంటామో అంతే చిన్నారుల బాలల పట్ల బాధ్యత తీసుకోవాలన్నారు. సంఘటనలు జరిగిన తరువాత తీసుకునే చర్యలకంటే, ముందుగా తీసుకునే నివారణ చర్యలు ముఖ్యమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండ పాఠశాలల యాజమాన్యాలు బాధ్యతగా వ్యవరించాలన్నారు. ప్రతి పాఠశాలలకు గ్రౌండ్ ఉండాలని, తద్వారా విద్యార్థులు శారీరకంగ, మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. పాఠశాలలు అనుమతి తీసుకునే ముందు ఉన్న గైడ్‌లైన్స్‌ను యాజమాన్యాలు పాటించాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి పాఠశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు ఉండాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అంటే ఫీజులు, వేతనాలు అని చూడకుండ బాధ్యతగ యాజమాన్యాలు వ్యవరించాలని, విద్యార్థి (బాలలు) భయం అనేది వారిలో లేకుండ ఉండాలని అన్నారు.ప్రతి పాఠశాలలో పిఇటిలు కూడ ఉండే విధంగా చూడాలన్నారు. పిల్లలకు సంబంధించి చట్టాల పట్ల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు, సిబ్బందికి అందరికి అవగాహన కల్పించటమే కాకుండ చట్టాలు అమలు పర్చటానికి యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో కమిటీలను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల సమావేమై సమస్యలను అధిగమించేలా చూడాలన్నారు. పిల్లల పరిరక్షణ చాలా ముఖ్యమని, చిన్న చిన్ని నిర్లక్ష్యంలతో పెద్ద సమస్యలు తలెత్తుతాయని ఎలాంటి నిర్లక్ష్యంలకు తావు లేకుండ పూర్తి బాధ్యత స్కూల్స్ యాజమాన్యాలు వహించాలన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న విలువ గొప్పదని, ఆ విలువ పేరెంట్స్‌కు కూడ ఉండదన్నారు. పాఠశాలల్లో లోపాలు లేకుండ చూడాలని వాటిని సరిచేసుకోవాలని సూచించారు. జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని రాష్ట్రంలో,దేశంలో విద్యావిధానంలో మార్పులు తీసుకరావటానికి కృషి చేద్దామన్నారు. కమిషన్ సభ్యులు చందన, సరితలు మాట్లాడుతూ జిల్లాలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండ యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాలల్లో ఉన్న లోపాలను సరిచేసుకోవాలని సూచించారు. చిన్నారిపై జరిగిన ఘటన బాధాకరం అని, కరస్పాండెంట్లు పిల్లల పట్ల బాధ్యత వహించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడ ముఖ్యమని, వారి భవిషత్ టీచర్లదేనని అన్నారు.

తెలంగాణలో ఉత్తమ ఫొరులాగా అందించే బాధ్యత కూడ టీచర్లదేనని అన్నారు. అందరి విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని, ఏ ఒక్కరి పట్ల నిర్లక్ష్యం చేసినా అది సరికాదన్నారు. పాఠశాలలో యాజమాన్యాలు తెలిపిన సమస్యలను తాము పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల కన్నా ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా ప్రగతి పై చేయిగ ఉంటుందని పలువురు ట్రస్మా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయకుమారి, ఇంటర్ అధికారి కిషన్, జిల్లా శిశు సంక్షేమ అధికారి శారద, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కార్యదర్శి చింతల రామచంద్ర, ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి, ఎంఇఓలు,హెచ్ఎంలు, పలువురు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్, ప్రతినిధులు, డిఇఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల క్లస్టర్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ సుధీర్

ధారూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త: రెండో విడతలు స్థానిక సంస్థ ఎన్నికల్లో నేపథ్యంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ల ను వికారాబాద్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సుధీర్ మంగళవారం సందర్శించారు. ధారూర్ మండల పరిధిలోని నాగసమందర్ క్లస్టర్, ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన డాటా ఎంట్రీను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల డాట ను ఎంట్రీ చేస్తున్నా ఆపరేటర్లు అప్రమత్తంగా ఉండి రిజెక్ట్ కాకుండా ప్రతిదీ క్షుణ్ణంగా పరిశీలించి ఎంటర్ చేయాలని సూచించారు. నామినేష న్లు ఎట్టి పరిస్థితుల్లో రిజెక్ట్ కాకుండా చూడాలని చెప్పారు. ఆయనతోపాటు మండల అభివృద్ధి అధికారి (మండల ఎన్నికల అథారిటీ) నర్సింలు, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్, పీఆర్ ఏఈ సమీర్, పంచాయతీ కార్యదర్శిలు ప్రశాంత్, నరేందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఫహీం, ఆర్ఓఏఆర్ఓ లు తదితరులు ఉన్నారు.

నాగసమందర్ నామినేషన్ క్లాస్టర్ పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్

ఉప్పరిపల్లిలో ఘనంగా జరిగిన శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజ

శామీర్‌పేట,డిసెంబరు 2, ప్రభాతవార్త:
ఉప్పరిపల్లి గ్రామంలో శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజా కార్యక్రమం ఘనంగా కన్నుల పండుగగా జరిగింది. శామీర్‌పేట మండలం ఉప్పరిపల్లి గ్రామంలో శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. అయ్యప్పమాలధార స్వాముల, భక్తులతో శ్రీఅయ్యప్పనామ స్మరణతో భక్తి పాటలతో మారుమోగింది. గురుస్వామి సత్యంస్వామి ఆధ్వర్యంలో కన్యస్వామి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీఅయ్యప్పమాలధార స్వాములు వి.లక్ష్మినారాయణస్వామి, వెంకటేశస్వామి, బాల్‌రాంస్వామి, రాముస్వామి, బాలుస్వామి, గణేశ్‌స్వామి, ఎం.లాలయ్య, మోహన్‌కృష్ణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలి

.మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి

..విద్యార్థులు పేరెంట్స్‌ను, ప్రజలను చైతన్యం చేయాలి

శామీర్‌పేట, డిసెంబరు 2, ప్రభాతవార్త: వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టటానికి ప్రజలను చైతన్యం చేయటానికి విద్యార్థులకు అవగాహన కల్పించటం జరుగుతుందని మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ అంశపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ పాల్గొన్న మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకపోవటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులను, ప్రజలను చైతన్యపర్చాలని, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండ ముందు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్‌ను ధరించాలని, ఇతర వాహనదారులు కూడ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండ చైతన్యం చేయటానికి కృషి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ట్రాఫిక్ సిఐ శంకరయ్య, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్‌రెడ్డి, ఎంఇఓ కమలాకర్, ప్రధానోపాధ్యాయులు వేణు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

పరిగి రూరల్ డిసెంబరు 2, ప్రభాతవార్త: పరిగి మండలపరిధిలోనీ సుల్తాన్పూర్ , రంగంపల్లి, గడి సింగపూర్ గ్రామాల్లోవరి కొనుగోలు కేంద్రాలను వికారాబాద్ జిల్లా అదన కలెక్టర్ లింగ్య నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందితనిఖీల్లో భాగంగా సెంటర్ కి వచ్చిన వరి దాన్యమును వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంటర్ ఇన్చార్జిలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వరి ధాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుంది , రైతుల పండించిన ప్రతి చివరి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కావలసిన గోనె సంచులను మరియు లారీలను అందుబాటులో ఉంచటం జరిగిందని తెలియజేస్తూ, రైతులు కూడా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యమును వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని జిల్లా యంత్రాంగం అంతయు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలును పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్

ఎంపి రాజేందర్‌పై తప్పుడు వ్యాఖ్యలు సరికాదు

-కేంద్ర నిధులతో రహదారి పనులు

ఘట్‌కేసర్, డిసెంబరు 2, ప్రభాతవార్త: కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయించి రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై మేడ్చల్ డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ తప్పుడు వ్యాఖ్యలు చేయడం తగదని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లలో ఆయన మాట్లాడుతూ ఎంపీగా ఎన్నికైన రెండు సంవత్సరాల కాలంలో ఈటల రాజేందర్ రోడ్డు ప్రమాదాల నివారణకు గాను ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేందుకుజాతీయరహదారి (163)పై ఘట్‌కేసర్ పరిధిలోని చౌరస్తాలో వంతెన, ఎన్‌టిపిసి చౌరస్తా, అంకుశాపూర్, మైసమ్మగుట్టల వద్ద అండర్‌పాసులను మంజూరు చేయించి రూ.150 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నారని మరో సంవత్సరంలో పనులు పూర్తి చేయించేందుకు ఎంపీ పనులను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి నిధులు కేటాయించిందని 15 ఏళ్లుగా గడుస్తున్నా పూర్తి కాలేదని, 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా పూర్తి చేయలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తుందని వంతెనకు మాత్రం మోః కల్గలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేయలేని పనులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుందని హైదరాబాద్-భూపాలపట్నం జాతీయరహదారిపై వందల కోట్ల నిధులతో కేంద్రం అనేక పనులను చేపడుతూ ప్రజలకు రవాణా సౌలభ్యం మెరుగు పరుచుతుందని ఆయన తెలిపారు. ఎంపీ రాజేందర్ ఏమి పనులు చేయలేదని వజ్రేశ్‌యాదవ్ అవాస్తవాలను ప్రచారం చేయడం సమంజసంగా లేదన్నారు. చౌకబారు ప్రకటనలు చేయకుండా డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి ఘట్‌కేసర్‌లో ఆర్ఓబీని పూర్తి చేయించాలని మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఇరిసెట్ విఎంటిడబ్ల్యూ ఈసీఈ మధ్య ఒప్పందం

ఘట్‌కేసర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ప్రముఖ కేంద్రీయ సంస్థ ఈరిసెట్ రైల్వే ఇన్సిస్ట్యూట్ అండ్ సిగ్నల్స్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ సికింద్రాబాద్‌తో ఒప్పందం కుదిరింది. ఈఎంఓయు తెలంగాణలోని మొదటి ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల కావడం అది విజ్ఞాన్‌కి రావడం మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ, విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు. ఈఎంఓయు వల్ల విద్యార్థులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యంపై ప్రాజెక్టు మీద శిక్షణా వర్క్‌షాప్ సెమినార్స్, ప్లేస్‌మెంట్ పొందడం జరుగుతుందని ఈఎంఓయు కోసం సహకరించిన విజ్ఞాన్ కళాశాల సీఈఓ శ్రావణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అప్పారావునాయుడు, ఈసీఈ విభాగం డాక్టర్ పుల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కె.పద్మలీల, డాక్టర్ ఎస్‌కె.మస్తాన్‌బాష, డాక్టర్ టి.శ్రీనివాసులు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, మరిమళ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలను ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

నమస్కారాలు అందుకున్న వాసవి వనిత క్లబ్‌ల సభ్యులు

వాసవి క్లబ్, వనితా క్లబ్‌లకు అవార్డుల పంట

షాద్‌నగర్, డిసెంబరు 2, ప్రభాతవార్త : షాద్‌నగర్ వాసవి క్లబ్, వనితా క్లబ్ ల సేవలకు అవార్డులు దక్కాయి. హైదరాబాదులో జరిగిన డిస్టిక్ కాన్ఫరెన్స్ లో ఈ పురస్కాలను అందుకున్నట్లు క్లబ్ అధ్యక్షులు కల్వమాణిక్యం, కల్వ మధుప్రియ తెలిపారు. ఉత్తమ సేవా క్లబ్ లతోపాటు 12 విభాగాలలో పురస్కారాలు అందుకున్నట్లు తెలిపారు. డిస్టిక్ స్థాయిలో పురస్కారాలు అందుకునేందుకు సహకరించిన దాతలకు, ఆర్యవైశ్యులకు వాసవి క్లబ్ అధ్యక్షులు కల్వ మాణిక్యం, వనిత క్లబ్ అధ్యక్షురాలు కల్వ మధుప్రియ కృతజ్ఞతలు తెలిపారు.

ఆపద్బాంధవుడు అగ్గి సురేష్

ఓటు కోసం వ్యక్తి ప్రాణంననిలబెట్టాడు

నందిగామ, డిసెంబరు 2, ప్రభాతవార్త : క్షణికావేశంలో క్రిమిసంహారక మందు త్రాగి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న శ్రీకాంత్ (28)ను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన సంఘటన నందిగామలో చోటుచేసుకుంది. నందిగామ మూడో వార్డుకు చెందిన శ్రీకాంత్ భార్యాభర్తల గొడవలో క్షణికావేశరలో క్రిమిసంహారకమందు సేవించి కుప్పకూలిపొయ్యాడు. అదే వార్డులో ప్రచారం చేస్తున్న అగ్గి మమత సురేష్‌గౌడ్‌లకు విషయం తెలియడంతో తమకున్న ఓటు పోతుందని ఏమాత్రం ఆలస్యం చేయకుండా తన కారులో శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం చేయించారు. ప్రస్తుతం శ్రీకాంత్ కోలుకుంటున్నాడని, ఆపద్బాంధవుడులా సకాలంలో స్పందించిన 3 వ వార్డ్ అభ్యర్థి అగ్గి మమత సురేష్‌గౌడ్‌లకు శ్రీకాంత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పుణ్యక్షేత్రాలకు ఆర్టీసి బస్‌టూర్ ఏర్పాటు

..హకీంపేట్ ఆర్టీసి డిపో మేనేజర్ సరితాదేవి

శామీర్‌పేట, డిసెంబరు 2, ప్రభాతవార్త : పుణ్యక్షేత్రాలకు ఆర్టీసి బస్‌టూర్‌ను తక్కువ ప్యాకేజీతో ఏర్పాటు చేసినట్లు, ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని హకీంపేట్ ఆర్టీసి డిపో మేనేజర్ సరితాదేవి సూచించారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ ఆర్టీసి డిపో మేనేజర్ సరితాదేవి మాట్లాడుతూ హకీంపేట్ డిపో రిసాలాబజార్ నుంచి అరుణాచలం టూర్ బస్ ప్యాకేజీని ప్రారంభించినట్లు తెలిపారు. పుణ్య క్షేత్రాలుగ ఉన్న కాణిపాకం టెంపుల్, గోల్డెన్ టెంపుల్, కంచి టెంపుల్, అరుణాచలం నాలుగు పుణ్యక్షేత్రాలకు ఆర్టీసి టూర్ బస్‌ను ఏర్పాటు చేసినట్లు ఆసక్తి ఉన్న సద్వినియోగం చేసుకో వాలన్నారు. సూపర్ లగ్జరీ బస్ టికెట్ పెద్దలకు రూ.4,500,పిల్లలకు రూ.3,500ధర నిర్ణయించి నట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీన సాయంత్రం 6గంటలకు హకీంపేట్ డిపో పరిధిలోని రిసాలా బజార్ నుంచి టూర్ బస్ బయలు దేరుతుందన్నారు. తిరిగి ఈ నెల 7వ తేదీ రాత్రికి వస్తుందన్నారు. కేవలం 35సీట్లు మాత్రమే ఉన్నట్లు ఆసక్తి ఉన్న వారు భక్తులు వెళ్లె వారు ఉంటే అడ్వాన్స్ టికెట్స్‌ను విలేజ్ బస్ ఆఫీసర్ సెల్‌నెంబరు 8008736888కు, ఎల్‌కె పవన్‌కుమార్ సెల్‌నెంబరు 9246113044లను సంప్రదించవచ్చని అన్నారు. ఆసక్తి ఉన్న వారు పుణ్యక్షేత్రాలను సందర్శించటానికి ఆర్టీసి సౌకర్యం కల్పించిందని ఆమె అన్నారు.

హకీంపేట్ ఆర్టీసి డిపో నుంచి పుణ్యక్షేత్రాలకు వెళ్లె బస్సు దృశ్యం

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

శామీర్‌పేట, డిసెంబరు 2, ప్రభాతవార్త : జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాల్‌గడిమలక్‌పేట్‌కు చెందిన ఓ వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతిచెందారు. మంగళవారం ఈ సంఘటన లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ మెయిన్‌రోడ్డు వద్ద చోటుచేసుకుంది. జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం లాల్‌గడిమలక్‌పేట్‌కు చెందిన ముద్దం నర్సింగ్‌రావు(55) లాల్‌గడిమలక్‌పేట్‌లోని ప్రధాన రోడ్డుపై ఉన్న బస్టాండ్‌కు వెళుతున్నట్లు, ఈ క్రమంలో జగ్గంగూడ వైపున నుంచి గుర్తు తెలియని కారు వెళుతూ నర్సింగ్‌రావును వెనక నుంచి ఢీకొట్టినట్లు, ఈ ప్రమాదంతో ఆయన తలకు, శరీర భాగాలకు తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు. తీవ్రగాయాలకు గురైన ముద్దం నర్సింగ్‌రావు అపస్మారక స్థితిలో ఉండటంతో అతని కుమారుడు కారులో మెడిసిటీ హాస్పిటల్‌కు చికిత్స కోసం తరలించారు. వైద్యులు పరిశీలించి ఆయన అప్పటికే మృతిచెందినట్లు తెలిపారని అన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే ప్రమాదానికి కారణమైన కారు కోసం పోలీసులు సిసి కెమెరాలు పరిశీలిస్తున్నారు.

శివాలయం భూమిని ఆక్రమణల నుంచి పరిరక్షించాలి

-ఎసికి ఫిర్యాదు చేసిన ఆలయ ధర్మకర్తలు

అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న గౌరీశంకర్ తదితరులు

ఘట్‌కేసర్, డిసెంబరు 2, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని ఆలయ ధర్మకర్తలు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేంధర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు అందజేశారు. శివాలయం భూమి కబ్జా చేస్తున్నారని గత మే 23న కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన స్పందించి ఘట్‌కేసర్ తహశీల్దార్‌ను విచారణకు ఆదేశించారని ఇంతవరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఆక్రమణదారులు ఆలయ పక్కన గోడ నిర్మాణం చేస్తుండటంతో ఆలయానికి ఉత్తర ప్రవేశ ద్వారం లేకుండా పోతుందని భక్తులకు ఇబ్బంది కరంగా ఉంటుందన్నారు. ఈనెల 30న వైకుంఠ ఏకాదశి రోజున 21 అడుగుల ఎత్తైన నల్లరాతితో కూడిన వీరహనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు భూమి పూజ నిర్వహించనున్నామని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విచ్చేయనున్నారని తెలిపారు. ఆలయ పక్కన కబ్జా చేస్తున్న భూమిని కాపాడాలని ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, శివకుమార్, చెన్నప్ప, నరేశ్, ఉదారి సత్యనారాయణ, మురళీ తదితరులు ఏసీని కోరారు.

వైభవంగా శ్రీరాధాకృష్ణుల కళ్యాణం..రథోత్సవం

ఘట్‌కేసర్,డిసెంబరు 2, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో శ్రీ రాధాకృష్ణుల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. శ్రీశివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు-ఆతబోధపీఠం వ్యవస్థాపకులు శ్రీసదానంద యోగీశ్వరులు (చింతపండు సంజీవయ్య) ఆధ్వర్యంలో శ్రీఖండవల్లి రమణాచార్యులు, ఎవిఎస్ఆర్‌కె.ఆచార్యులు వైదిక బృందం మంత్రోచ్చారణాల మధ్య బ్రహ్మోత్సవాలను ఘనంగా జరుపుతున్నారు. 48వ శ్రీమద్భవద్గీతా జయంతి సందర్భంగా అఖండ హరేరామ నామ సప్తాహము, 506వ శ్రీశివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞము, శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి రజతోత్సవం సందర్భంగా శ్రీసుదర్శన లక్ష్మీ వేంకటేశయాగసహిత బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం సుదర్శన లక్ష్మీవెంకటేశ యాగం, శ్రీరాధాకృష్ణుల కళ్యాణం జరిపించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ వేదికపై ఉత్సవ మూర్తులకు అర్చకులు రాధాకృష్ణ మంత్రోచ్చారణాలు, భక్తుల గోవిందనామ స్మరణ మధ్య కళ్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కళ్యాణం తిలకించి దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాత వితరణ చేయగా పరిసర కాలనీల నుంచి ప్రజలు వచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. సాయంత్రం రథంపై గోవింద నామస్మరణతో ఊరేగింపు నిర్వహించారు. కళాకారుల నృత్యాలు, కేరళ వాయిద్యాల శబ్దాల నడుమ రథం సాగింది. మత్‌భగవద్గీతా భక్త సమాజం స

అంబేద్కర్ కాలనీలో మాట్లాడుతున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తదితరులు.

కాంగ్రెస్ వైఫల్యాన్ని ఎండగట్టాలి

సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తాచాటాలి
గులాబీ నేతలు జిల్లెల్ల వెంకట్ రెడ్డి, ఈట గణేష్ కార్యకర్తలకు దిశా నిర్దేశం

నందిగామ, డిసెంబరు 2, ప్రభాతవార్త : స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టి బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్, వార్డ్ సభ్యుల అభ్యర్థులను గెలిపించుకోవాలని మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డిలు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం నందిగామ అంబేద్కర్ కాలనీలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్రగారి స్వామి ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థి కొమ్ము వెంకటయ్య, వార్డ్అభ్యర్థిగా పోటీ చేస్తున్న దార సురేష్‌లకు మద్దతుగా కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం లేదని అధైర్యపడొద్దని, ప్రజలకు బిఆర్ఎస్ పట్ల ఆదరణ ఏమాత్రం తగ్గలేదన్నారు. రాబోయే రోజులన్నీ బిఆర్ఎస్ దేనన్నారు. ఈ సమావేశంలో కొడిచర్ల నరసింహ, ఏకుల యాదయ్య, కోర్ణ నర్సింలు, శివగల యాదయ్య, పాల్మాకుల పెంటయ్య , మోర్స్ నర్సింలు, ఎర్రగారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టోకెన్లు తీసుకుని నామినేషన్‌ల కోసం వేచి ఉన్న అభ్యర్థులు

నామినేషన్ల గడువు చివరి రోజు
టోకెన్లు తీసుకొని లైన్లో ఉండి నామినేషన్లు వేసిన అభ్యర్థులు

మోమిన్‌పేట్, డిసెంబరు 2, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల ను పురస్కరించుకుని మంగళవారం మోమిన్ పేట్ మండలంలో పలు గ్రామాలలో సమయం ముగిసిన కూడా అభ్యర్థులు ఎక్కువ కావడంతో ఎన్నికల అధికారులు టోకె న్లు ఇచ్చి రాత్రి వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేష న్లు వేశారని సంబందిత ఎన్నికలకు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా క్లస్టర్ల రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ఇంఛార్జిగా నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్, డిసెంబరు 2, ప్రభాతవార్త : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తెలంగాణ లోని పార్టీ జిల్లా ఇంఛార్జీల నియామకాలను ప్రకటించగా, షాద్ నగర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారిని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ ఇంఛార్జిగా నియమించారు.ఆర్.ఎస్. ఎస్-ఏబీవీపీ లో విద్యార్థి దశ నుంచే విద్యార్థి నాయకునిగా జాతీయవాద ఉద్యమాలలో తన ప్రయాణాన్ని ప్రారం భించిన శ్రీవర్ధన్ రెడ్డి గారు, బీజేపీ లో రెండు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. గతంలో తెలంగాణ విమోచన కమిటీ ఛైర్మన్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సంగారెడ్డి జిల్లా ఇంఛార్జిగా, భద్రాద్రి కొత్తగూడం

నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన బిజెపి మాజీ మండల అధ్యక్షుడు..

దుద్యాల్, డిసెంబరు 2, ప్రభాతవార్త : దుద్యాల్ మండల బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాళిగే రాములు బిజెపిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.. పార్టీ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్ లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి అధికార పార్టీకి చెందిన సర్పంచ్ ఉంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని, కొత్త అలివేలు శ్రీశైలం గౌడ్ కి మద్దతుగా పార్టీలోకి రావడం జరిగిందన్నారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన శ్రీనివాస్, మొగులయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖాజ, పిఎసిఎస్ డైరెక్టర్

కాంగ్రెస్ లో చేరిన బిజెపి మాజీ మండల అధ్యక్షుడు

ఖలీల్, శ్రీశైలం గౌడ్, సత్యనారాయణ, ముజీబ్, కృష్ణ, కేశవులు, అనిల్, నరేందర్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

కడ్తాల్ సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు

కడ్తాల్,డిసెంబరు 2, ప్రభాత వార్త : కడ్తాల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థుగా బిఆర్ఎస్ పార్టీ నుండి భావండ్లపల్లి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నుండి బిక్షపతి, మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,స్థానిక నేతలు, కార్యకర్తలు యువకులు హాజరయ్యారు. గ్రామ అభివృద్ధి, స్థానిక మౌలిక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలిపారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ

కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విధానం మరింత అభివృద్ధికి దృష్టి సారిస్తాం

అమెరికా వైద్య బృందం

మేడ్చల్, డిసెంబరు 2, ప్రభాతవార్త : ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి ఘన్‌పూర్‌లోని మెడిసిటి వైద్య కళాశాలను అమెరికాలోని మినిసోటాలో గల మయో క్లినిక్ వైద్య విజ్ఞాన సంస్థ వైద్య బృందం సందర్శించారు. సోమవారం సందర్శించారు. మెడిసిటి వైద్య కళాశాలకు చెందిన అధ్యాపక బృందంతో పాటూ యాజమాన్యం కూడా పాల్గొన్న ఈ ప్రత్యేక సమావేశంలో వైద్య విజ్ఞాన సంస్థ గ్యాస్ట్రోఎంటిరియాలజిస్టు శాంతి స్వరూప్ వేగి, వైద్య బృందం సభ్యులు పాల్గొని పలు విషయాలపై చర్చించారు. అనంతరం శాంతి స్వరూప్ మాట్లాడుతూ ప్రస్తుత పర్యటనలో ఇక్కడి విషయాలపై అవగాహన కల్పించుకోవడం కోసం మెడిసిటి వైద్య కళాశాలను సందర్శించామని ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో వైద్య విదానం మరింత అభివృద్ధి చెందించడానికి అవసరమైన రీతిలో కలసి పని చేసే దిశగా దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ విజయవాడ ఎమ్మెల్యే యలమంచలి సత్యన్నారాయణ చౌదరి (వైఎస్ చౌదరి), లోటస్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ వియస్ వి ప్రసాద్, మెడిసిటి వైద్య కళాశాల ప్రసిడెంట్ ప్రొఫెసర్ కె శివరామ

మెడిసిటి వైద్య కళాశాల యాజమాన్యంతో సమావేశమైన అమెరికా వైద్య విజ్ఞాన సంస్థ మయో క్లినిక్ వైద్య బృందం

కృష్ణ, ప్రిన్సిపల్ దేవేంద్ర సింగ్, వైస్ ప్రిన్సిపాల్ శైలేంద్ర, మెడికల్ కళాశాల, హాస్పిటల్ వైద్య విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్

మేడ్చల్, డిసెంబరు 2, ప్రభాతవార్త : ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాల నివారణకు పాటుపడాలని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూధన్ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పౌరుల ప్రయోజనం కొరకు ఏర్పాటు చేయబడినవని వాహనదారులు, కాలినడకన వెళ్లే వారికి ప్రమాదాలు జరగకుండా నిబంధనలు రూపొందించబడ్డాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యే ప్రొజెక్టర్ పై పలు ప్రమాదాల వీడియోలను ప్రదర్శించి విద్యార్థుల్లో సీఐ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ పరశురాం, కళాశాల

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ మధుసూధన్

కరస్పాండెంట్ కమలాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవరాజ్, డైరెక్టర్‌లు గణేష్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

నామినేషన్‌ల స్వీకరణ కేంద్రాల తనిఖీ

ఎన్నికల పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష

వికారాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త : నవాబ్ పెట్, వికారాబాద్ మండలాల్లోని నామినేషన్ స్వీకరణ కేంద్రాల ను ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాష మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. వికారాబాద్ మండలం సిద్దులుర్, నవాబ్‌పేట్ మండలంలోని నవాబ్ పెట్, ఏక్మామిడి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల ను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాల ను పరిశీలించారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాల ం క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్‌ను పరిశీలించారు. అవసరమైన వారికి హెల్ప్ డెస్క్ ద్వార సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అ నుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని

నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష

అన్నారు. నిర్ణీత గడువు లోపల నామినేషన్‌లు స్వీకరించేందుకు టోకె న్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.

నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 2, ప్రభాతవార్త : పోచారం మున్సిపల్ దివ్యానగర్‌లోని నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 అతిథ్యమిస్తుందని కళాశాల డైరక్టర్ దివ్య నల్ల మంగళవారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8,9 తేదిల్లో రెండు రోజులపాటు నిర్వహించే గ్రాండ్ ఫినాలే సాఫ్ట్‌వేర్ ఎడిషన్ వేదికకు తమ కళాశాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో అత్తుత్యమ కళాశాలలనే ఎంపిక చేసే ఈ కార్యక్రమానికి తమ కళాశాలను ఎంపిక చేయడం గర్వంగా ఉందని అన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు టీంకు ఆరుగురు చొప్పున 120 మందికిపైగా ఇంజినీరింగ్ విద్యార్థులుహాజరౌతారని తెలిపారు. ప్రతిభకు, సృజనాత్మకతకు సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ వేదిక ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి మంచి అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి తమ కళాశాల అధ్యాపక బృందం సిద్ధమైందని తెలిపారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్‌లో చేరిన అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు

షాద్‌నగర్, డిసెంబరు 2, ప్రభాతవార్త : మనది శ్రమజీవుల పార్టీ అని దొరల పార్టీ కాదని పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. స్థానిక ఎలక్షన్లో భాగంగా నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థి సంటి రమేష్ మరియు 5వ వార్డ్ అభ్యర్థి సంటి ఆనంద్, సంటి పోషయ్య, మంగళవారం స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ కండువా

కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

మనది శ్రమజీవుల పార్టీ

కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని గ్రామాల్లో సంపూర్ణ అభివృద్ధి జరగాలి ప్రభుత్వ సహాయ సహకారాలు పొందాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకడం ఎంతో శ్రేయస్కరమని అన్నారు. దొరల పార్టీలలో కష్టజీవులకు పేదలకు ఒరిగేది ఏమీ లేదని వారు వారి కుటుంబాలు తప్ప పేద ప్రజల అభివృద్ధి చెందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం, అప్పారెడ్డి గూడ మాజీ ఉప సర్పంచ్ సీతారాం, అన్వర్, మాణిక్యం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

కాంగ్రెస్ విధ్వంస పాలనతో ప్రజలు విసిగిపోయారు

: పట్నం అవినాష్‌రెడ్డి
సంకేపల్లిగూడ, బోడంపహాడ్ నుండి బిఆర్ఎస్ చేరికలు..

షాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల లోనే విధ్వంస వాళ్లను కొనసాగించడంతో ప్రజలు విసిగిపోయారని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం షాబాద్ మండలంలోని సంకేపల్లి గూడ, బోడం పహాడ్ తదితర గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బిజెపి నాయకులు అవినాష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు పార్టీ అధ్యక్షుడు నర్సింగరావు గారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలే వల్లనే బీఆర్ఎస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని అవినాష్ రెడ్డి అన్నారు. మరో రెండేళ్ల తర్వాత టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అందుకోసం పార్టీ కార్యకర్తలు ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో సైనికుల పని చేయాలని ఆయన అన్నారు. మండల శాఖ అధ్యక్షుడు గూడూరు నర్సింగరావు, సర్దార్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఆయనతో ఉన్నారు. రాగా సంకేపల్లి కూడా నుండి కాల్వ రవిందర్ రెడ్డి,కాల్వ శ్రీనివాస్ రెడ్డి, బాగుల గణేష్, శ్రీధర్ రెడ్డి, పెద్ద శ్రీనివాస్ రెడ్డి, చీమల సతీష్, ముడిమల అనిల్ గౌడ్, గూడెం శివ గౌడ్, నర్సిమా రెడ్డి కాల్వ,

పార్టీలో చేరుతున్న వారికి కండువావేసి ఆహ్వానిస్తున్న అవినాష్ రెడ్డి

గణపురం బుచ్చయ్య తదితరులు సంకెపల్లిగూడ లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీఆర్ఎస్ లో చేరారు. అలాగే బోడంపహాడ్ గ్రామం నుండి తదితరులు పార్టీలో చేరారు.

ఉత్సవాల అర్చకులకు రూ.50 వేలు

..డానో రాజుకు సత్కారం

ఘట్‌కేసర్, డిసెంబరు 2, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్ గీతామందిర్‌లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో పాల్గొంటున్న అర్చక వైదిక బృందానికి శివారెడ్డిగూడలోని డానో కంపెనీ మేనేజింగ్ డైరక్టర్ సత్యనారాయణరాజుకు రూ.50,000లు అందజేశారు. ఆలయ నిర్వహకుల విజ్ఞప్తి మేరకు భక్తి, ఆధ్మాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహించే విధంగా డిఎస్ఎన్ రాజు కంపెనీ ద్వారా అర్చకులకు తన వంతుగా రూ.50 వేలు నగదు బహుకరించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ దంపతులు రాజును శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ నిర్వహకులు వెంకట్‌రెడ్డి, రాజేశ్, భరత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



డానో యాజమాని సత్యనారాయణరాజును సన్మానిస్తున్న మున్సిపల్ మాజీ

ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించాలి

ఎంపిడిఒ రవిచంద్ర కుమార్ రెడ్డి

కేశంపేట, డిసెంబరు 2, ప్రభాతవార్త : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఎంపిడిఒ రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేశంపేట మండల పరిధిలో 29 గ్రామపంచాయతీ లకు, 260 వార్డు సభ్యులకు పోలింగ్ కేంద్రాల ప్రకారం ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్‌ను మంగళవారం సెక్రికేషన్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిష్టయ్య మరియు ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ ద్వారా ప్రిసైడింగ్, ఓ.పీ.ఓల కేటాయింపు
రీపోలింగ్‌కు అస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలి
ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ,డిసెంబరు 2, ప్రభాత వార్త : రీ పోలింగ్ కు అస్కారం లేకుండా ప్రిసైడింగ్, ఓ.పీఓలు విధులు నిర్వర్తించాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని రంగారెడ్డి జిల్లాలో రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 526 గ్రామ పంచాయతీల సర్పంచ్, 4668 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ

సమావేశంలో మాట్లాడుతున్న జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతోపాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. అనంతరం పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు అన్ని విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, రీపోలింగ్ కు అస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, నోడల్ అధికారి శ్రీలక్షి ్మ, నోడల్ అధికారులు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణోత్సవం

షాద్‌నగర్, డిసెంబరు 2, ప్రభాత వార్త : గత 41 రోజులుగా షాద్ నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఘనంగా ముగిసింది. సంటి వీరప్ప ఆధ్వర్యంలో గాంధీ నగర్ కాలనీ, న్యూ సిటీ కాలనీలో అక్టోబర్ 22న ఇంటింటా హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం జై శ్రీరామ్ టీమ్ ఆధ్వర్యంలో నిరాటంకంగా 41 రోజుల పాటు ఘనంగా జరిగింది. ముగింపు సందర్భంగా విజయ్ నగర్ కాలనీలోని శ్రీ సహస్ర లింగేశ్వర వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్‌కి సింధూర ధారణ, హనుమాన్ పూజ, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. తర్వాత విజయ్ నగర్ కాలనీలో పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్ టీమ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు. 41 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సంటి వీరప్ప గారికి జై శ్రీరామ్ టీమ్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. శ్రీ సహస్ర లింగేశ్వర వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు బాలగోపాల్, శేఖర్ రెడ్డి సహా కమిటీ సభ్యులను సత్కరించారు.

మండలంలో పలువురి బైండోవర్..

దుద్యాల్, డిసెంబరు 2, ప్రభాత వార్త : మండలంలో శాంతి, భద్రతల నేపథ్యంలో పలువురిని బైండోవర్ చేసినట్లు తహసిల్దార్ కిషన్, ఎస్సై శ్రీశైలం తెలిపారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో గొడవలు జరిగే అవకాశం ఉందని ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు.ఎలాంటి గొడవలు, అల్లర్లు సృష్టించిన, పాల్గొన్న ఒక లక్ష రూపాయల వరకు జరిమాన, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలేపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బుగ్గప్ప, విశాల్ ల ం హకీంపేట్ వాసులు యాదయ్య, వెంకటయ్య ల ం బైండోవర్ చేశారు.

తహసీల్దార్ ముందు పలువురిని బైండోవర్ చేస్తున్న పోలీసులు